జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 189 | SANDESHAM TIMES | శుక్రవారం 05 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.


# ఓ అద్భుతంలా ఉండాలి: సీఎం

## అమరావతిని క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

గవర్నర్ నివాసం, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణాలకు ఆమోదం

మౌలిక వసతుల కోసం రూ.7,380 కోట్ల నాబార్డు రుణానికి అంగీకారం

నీరుకొండపై తెలుగు వైభవ ప్రతీకగా భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

నిర్మాణాల్లో వేగం, నాణ్యతపై రాజీ వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఒక 'క్రియేటివ్ సిటీ'గా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో నిర్మించే ప్రతి భవనం ప్రత్యేకంగా, విలక్షణంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదముద్ర వేసింది. రాజధాని భవనాల డిజైన్ల కోసం గతంలోనే విస్తృతమైన అధ్యయనం చేశామని సీఎం గుర్తుచేశారు.

**కీలక నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్**
అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయమైన 'లోక్ భవన్' నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ భవనాన్ని రూ.169 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అదేవిధంగా, రూ.165 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. వీటితో పాటు 2024-25 వార్షిక గణాంకాల నివేదికలను కూడా అథారిటీ ఆమోదించింది. రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాబార్డు నుంచి రూ.7,380 కోట్ల భారీ రుణాన్ని స్వీకరించేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని సీఆర్డీఏ అథారిటీ అంగీకారం తెలిపింది. ఈ-3 సీడ్ యాక్సెస్ రహదారిని జాతీయ రహదారి-16తో అనుసంధానించే పనుల కోసం రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

**నీరుకొండపై తెలుగు వైభవం.. ఎన్టీఆర్ విగ్రహం**
తెలుగువారి ఆత్మగౌరవాన్ని, వైభవాన్ని చాటిచెప్పేలా నీరుకొండ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది కేవలం ఒక విగ్రహంగా కాకుండా, తెలుగు సంస్కృతీ

మిగతాది 2 లో...

# పరిశీలన తర్వాతే అనుమతులు

## ఎస్ఐపీబీ సమావేశంలో 31 కంపెనీలకు గ్రీన్ సిగ్నల్

ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించాకే అనుమతివ్వాలన్న మంత్రి లోకేశ్

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సమర్థంగా అమలు చేయాలని సూచన

చింతా ఎనర్జీ, రిలయన్స్ వంటి సంస్థల నుంచి భారీ పెట్టుబడులు

కొత్త పరిశ్రమల ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో 31 కంపెనీల పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "పరిశ్రమల ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ప్రభుత్వ, కంపెనీల సమయం వృథా కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన 31 కంపెనీల ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఈ సమావేశంలో మంత్రులు

మిగతాది 2 లో...

# వర్షించని మేఘం, శ్రమించని మేధావి

## ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే: పవన్ కల్యాణ్

- చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
- జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం
- రాష్ట్రాభివృద్ధికి కూటమి నాయకుల ఐక్యతే మూలం అని ఉద్ఘాటన
- ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
కూటమిలోని మూడు పార్టీల నాయకుల ఐక్యతే రాష్ట్ర ప్రగతికి మూలమని, ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్ల పాటు కొనసాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



# రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం

## మేం వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్

జీడిమెంట్ల పారిశ్రామికవాడలో పర్యటించిన కేటీఆర్ నేతృత్వంలోని నిజనిర్ధారణ బృందం

అనుముల రేవంత్ రెడ్డి కాదు.. అవినీతి కొండ అని విమర్శ

ఢిల్లీకి మూటలు పంపించే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని వ్యాఖ్య

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తమ

మిగతాది 2 లో...



# ప్రెస్ మీట్ తో జగన్ సాధించిందేంటి?

జగన్ ప్రెస్ మీట్ ఓ డ్రామా అంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

పిన్నెల్లి, జోగి రమేశ్ వంటి వారిని జగన్ వెనకేసుకొస్తున్నారని విమర్శలు

ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పకడ్బందీగా అమలు చేస్తోందని వెల్లడి

సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టీకరణ

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
వైసీపీ అధినేత జగన్ ఇవాళ నిర్వహించిన సుదీర్ఘ మీడియా సమావేశంపై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నాలుగు గోడల మధ్య మూడు గంటల పాటు ప్రెస్ మీట్ పెట్టి జగన్ రెడ్డి ఏం సాధించారు?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు

2



# రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం

ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం తక్కువ ధరకు విక్రయించిన భూములను వెనక్కి తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల పారిశ్రామిక పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, అనుముల రేవంత్ రెడ్డి కాదని, ఆయన అవినీతి అనకొండ అని విమర్శించారు. కోట్లాది రూపాయల భూకుంభకోణంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల కోసం, పరిశ్రమల కోసం కేటాయించాల్సిన భూములను రేవంత్ రెడ్డి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అమ్మి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని ఆ సొమ్మును ఢిల్లీకి తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఢిల్లీకి నిధులు తరలించే ప్రయత్నాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. గజం ధర రూ.లక్షన్నర పలుకుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.4,000కే అప్పగిస్తోందని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఒకచోట, హిల్ట్ పాలసీ పేరుతో మరొకచోట రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూల్చివేస్తున్నారని, కానీ పెద్దవాళ్లకు మాత్రం భూములు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఓ అద్భుతంలా ఉండాలి: సీఎం

సంప్రదాయాలు, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల జీవిత విశేషాలు, రాష్ట్ర వనరులను ప్రతిబింబించే ఒక చారిత్రక కట్టడంగా నిలవాలన్నారు. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉత్తమ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇది తెలుగు ప్రజలందరి ప్రాజెక్టుగా, వారి భాగస్వామ్యంతోనే నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**నిర్మాణాల్లో వేగం, నాణ్యత ముఖ్యం**

ప్రస్తుతం రాజధాని పరిధిలో 85 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ భవనాలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల నివాస సముదాయాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువు కంటే ముందే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సీఆర్డీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ





**పెద్ద దోర్నాల సందేశం టైమ్స్** దోర్నాల భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల వసతి గృహమునందు బట్టు మనామణారెడ్డి కుమారుడు బట్టు రిత్విక్ రెడ్డిస్వామి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 18 మెట్ల కలశ పూజ, పడిపూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అయ్యప్ప స్వాముల చేత ఘనంగా జరిగింది.జానపాడు బుజ్జి స్వామిచే భజన, కోలాటం, విగ్నేశ్వరుడు, శివపార్వతులు, నీలంపాటి అమ్మవారు మహిళలుతదితర వేషధారణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామ సంకీర్తనలతో,పాటలతో అయ్యప్ప స్వాములు నృత్యం చేశారు.అయ్యప్ప స్వామి శరణాలతో భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల ప్రాంగణమంతమారు మోగింది. అయ్యప్ప స్వాములు శివ, భవాని స్వాములకు,భక్తులు అందరూ తీర్థ ప్రసాదము స్వీకరించి అయ్యప్ప కృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భంగా రాత్రి10 గంటలకు అయ్యప్ప,శివ,భవాని స్వాములకు,భక్తులందరికీ అల్పాహారము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బట్టు సుధాకర్ రెడ్డి,బట్టు రమణారెడ్డి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామికి అభిషేకం,దత్త జయంతి ఘనంగా జరిగింది.





**పెద్ద దోర్నాల సందేశం టైమ్స్** పెద్ద దోర్నాల మండలం దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలోదత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి అభిషేకం గురువారం ఘనంగా జరిగింది.ప్రేమ సాయి దివ్య మందిరంలో అనఘ మాత సమేత, దత్తాత్రేయ స్వామి అష్ట పుత్రసహిత కలిశా ఆరాధన దత్త హెూమం కార్యక్రమాలు మోహిత్ శర్మ వేదమంత్రాలతోఘనంగా నిర్వహించారు.దత్తాత్రేయ స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొంతమంది దంపతులు దత్త హెూమం ఘనంగా నిర్వహించారు.యడపల్లి గ్రామ వాస్తవ్యులు పొందుగుల బాలి రెడ్డి ధర్మపత్ని వెంకటరమణ దంపతులు దత్త జయంతి సందర్భంగా బాబాకు నూతన వస్త్రాలు సమర్పించారు. హైదరాబాద్ వాస్తవ్యులు హరిబాబ,గుప్త దాతలు దత్తాత్రేయ జయంతి సందర్భంగా దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోదోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరం ప్రెసిడెంట్ మేడా లక్ష్మీ ప్రసన్న కార్యదర్శి ఒంటేరు వెంకటరమణ టేజరర్ పెరుమాళ్ళ రామారావు బొచ్చు వీరారెడ్డి ఎన్ నారాయణ ఎం మల్లికార్జున ఎన్ రవికుమార్ పర్చూరు.శ్రీను దేవస్థానంకమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశీలన తర్వాతే అనుమతులు

టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పాల్గొనగా, మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్‌గా హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**ఎస్ఐపీబీ ఆమోదించిన కంపెనీల వివరాలు**

మొత్తంగా ఇప్పటి వరకు 13 సార్లు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా 7,62,148 ఉద్యోగాలు రానున్నాయి. గురువారం జరిగిన 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలను అందుకోనున్న ఆరు కంపెనీలతో సహా మొత్తంగా 31 కంపెనీలకు ఆమోదం లభించింది. ఆమోదం పొందిన కంపెనీలు... పెట్టుబడులు... ఉద్యోగాల వివరాలివే...

చింతా ఎనర్జీ- రూ.8,500 కోట్లు-5800 ఉద్యోగాలు
గనేకో త్రీ ఎనర్జీ- రూ.2,140 కోట్లు-1000 ఉద్యోగాలు
శ్రేష్ఠ రెన్యూవబుల్స్- రూ.70 కోట్లు-339 ఉద్యోగాలు
క్యూపై ఇండియా- రూ.47 కోట్లు-9 ఉద్యోగాలు
క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్- రూ.15 కోట్లు-30 ఉద్యోగాలు
క్యూక్టైర్ వాయన్స్ క్వాంటం ల్యాబ్స్- రూ.14 కోట్లు-5-12 ఉద్యోగాలు
సైబ్రా నెక్స్- రూ.10 కోట్లు-10-15 ఉద్యోగాలు
క్యూ బీట్స్- రూ.37 కోట్లు-40 ఉద్యోగాలు
ఎనటల్లా ఏఐ థెరా ప్యూటిక్స్- రూ.6 కోట్లు-40 ఉద్యోగాలు
ఫార్టీటూ42 టెక్నాలజీ ఇన్నోవేషన్స్- రూ.9 కోట్లు-5-8 ఉద్యోగాలు
సిప్సా టెక్ ఇండియా- రూ.1140 కోట్లు-1251 ఉద్యోగాలు
శ్రీ తమ్మిన సాఫ్ట్వేర్ సొల్యూషన్స్- రూ.62 కోట్లు -500 ఉద్యోగాలు
ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం- రూ.30 కోట్లు-600 ఉద్యోగాలు
నాన్రెల్ టెక్నాలజీస్- రూ.50.67 కోట్లు-567 ఉద్యోగాలు
పీవీఆర్ హస్పటాలిటీస్- రూ.225 కోట్లు-1230 ఉద్యోగాలు
మెగ్లాన్ లీజర్స్- రూ.348 కోట్లు-1700 ఉద్యోగాలు
యాగంటి ఎస్టేట్స్- రూ.61 కోట్లు-250 ఉద్యోగాలు
నాందీ హెూటల్స్- రూ.150 కోట్లు-222 ఉద్యోగాలు
రిలయెన్స్ కన్స్యూమర్ ప్రొడెక్ట్స్- రూ.1622 కోట్లు-1200 ఉద్యోగాలు
రామాయపట్నం కార్గో రెసిప్షన్ టెర్మినల్- రూ.1615 కోట్లు-1300 ఉద్యోగాలు
సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్- రూ.45 కోట్లు-300 ఉద్యోగాలు
టీజీవీ ఎస్ఆర్ఏఏసీ- రూ.1,216 కోట్లు-400 ఉద్యోగాలు
శ్రీ వెంకటేశ్వర బయోటెక్- రూ.122 కోట్లు-184 ఉద్యోగాలు
ఎమర్జ్ గ్లాస్ ఇండస్ట్రీస్- రూ.182 కోట్లు-415 ఉద్యోగాలు
జీయట్ ఎనర్జీస్- రూ.305 కోట్లు-300 ఉద్యోగాలు
రామన్ సింగ్స్ గ్లోబల్ ఫుడ్ పార్క్- రూ.141 కోట్లు-600 ఉద్యోగాలు
గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్- రూ.320 కోట్లు-700 ఉద్యోగాలు
మల్లాది డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్- రూ.343 కోట్లు-355 ఉద్యోగాలు
విరూపాక్ష ఆర్గానిక్స్- రూ.1225 కోట్లు-1500 ఉద్యోగాలు
రాముకా గ్లోబల్ ఎకో వర్క్స్- రూ.193 కోట్లు-426 ఉద్యోగాలు
మాస్ ఫ్యాబ్రిక్ పార్క్- రూ.200 కోట్లు-35000 ఉద్యోగాలు

# ప్రెస్ మీట్ తో జగన్ సాధించిందేంటి?




సంతోషంగా ఉంటే ఓర్వలేక, బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో వచ్చి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతుంటే జగన్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. "ఆయనకు సంబంధించిన నాలుగు ఛానళ్లను పెట్టుకుని హంగామా చేస్తున్నారు. అందరు జర్నలిస్టులను పిలిచి, వారు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకుంటున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వంటి నరరూప రాక్షసుడిని దేవతామూర్తిగా, జోగి రమేశ్ లాంటి వారిని గొప్ప వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారా? తిరుమల పరకామణిలో స్వామివారి హుండీ కొట్టేసిన వారిని వెనకేసుకొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు" అని మండిపడ్డారు. మహిళలపై దాడులు చేసిన వారిని, గంజాయి సరఫరా చేసే వైసీపీ నాయకులను జగన్ సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టినా జగన్‌కు సిగ్గురావడం లేదని, ఆయన నైజాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. "2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో అధికారం చేపట్టింది. వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకెళుతుంటే, సూపర్ సిక్స్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. "64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. 'తల్లికి వందనం' ద్వారా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు జమ చేశాం. 'అన్నదాత సుఖీభవ' రెండో విడత కింద రూ.6310 కోట్లు అందించాం. 'దీపం-2' పథకం ద్వారా రూ.2104 కోట్లతో 2.5 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశాం" అని తెలిపారు. మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, 16,397 ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నిర్వహించడం వంటివి తమ ప్రభుత్వ విజయాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని, తుఫాన్ నష్టానికి హెక్టార్‌కు రూ.25 వేలు అందిస్తున్నామని అన్నారు. "ఇవన్నీ ప్యాలెస్‌లలో కూర్చుంటే కనిపించవు జగన్ రెడ్డీ. మద్యం ద్వారా రూ.3,500 కోట్లు అవినీతికి పాల్పడిన మీరు మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ ప్రెస్ మీట్ పెట్టారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే

నాయకుల మధ్య చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్‌లు ఉంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. అలాగే, కూటమి ప్రభుత్వానికి ఇంతటి ప్రజాబలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తేలేకపోతే మన పదవులన్నీ నిష్ప్రయోజనమే" అని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పుల కోసమే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ప్రారంభించామని వివరించారు. ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని గుర్తుచేశారు. "ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా నాకు పదోన్నతి విలువ తెలుసు. అందుకే ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, కేవలం అర్హత ఆధారంగానే ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు.

**మన ఐక్యతే రాష్ట్రానికి బలం**

కూటమిలోని మూడు పార్టీలకు విభిన్న భావజాలాలు ఉన్నప్పటికీ... రాష్ట్రం బాగుండాలి- అరాచకాలు ఉండకూడదు అనే ఉమ్మడి లక్ష్యంతో అందరం ఒక గొడుగు కిందకు చేరామని పవన్ అన్నారు. "మన మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, కమ్యూనికేషన్ గ్యాప్‌లు సహజం. కూర్చుని మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. చిన్నగా మొదలైన మన కూటమి, ఈరోజు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో బలమైన శక్తిగా నిలిచింది. మన ఐక్యత వల్లే నామినేటెడ్ పదవులు ఇవ్వగలుగుతున్నాం. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు శ్రమిస్తే రాష్ట్రానికి సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.



**పదవి బాధ్యత, అలంకారం కాదు**

గత ప్రభుత్వ పాలనను ప్రస్తావిస్తూ, "శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటివరకు దొరికింది కేవలం 10 శాతం సంపదే. దాని విలువే వేల కోట్లు ఉంటే, ఇక దొరకని సంపద విలువ ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇలాంటి అవినీతిని అరికట్టి, బలహీనుల గొంతుకగా మనం నిలవాలి" అని పిలుపునిచ్చారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునే ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వబోమని గత పాలకులు బెదిరించారని, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేయాలని చూశారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లోనూ జనసేన కార్యకర్తలు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని అభినందించారు. "సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడమే జనసేన లక్ష్యం. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని గౌరవిస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'స్వచ్ఛరథాల'ను పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తెప్పించిన ఈ వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు దత్త జయంతి వేడుకలు జోగిపేటలో ఘనంగా



**సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4డిసెంబర్** శ్రీ గురు దత్త జయంతి సందర్భంగా గురువారం జోగిపేట శ్రీ మాణిక్ ప్రభు మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ %ూవీజ% చైర్మన్ డి. బి. నాగభూషణం, చాపల వెంకటేశం, గుర్రపు క్రిష్ణ, శరత్ బాబు, ఉల్వాల రాజు, ఆకుల శంకర్‌తో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రమణా శర్మ, దత్తు పంతులు, శంకర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం పంపిణీ చేశారు.

# పురుషుల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**సందేశం టైమ్స్ అందోల్ నియోజకవర్గ ప్రతినిధి 4డిసెంబర్** రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యా ఆదేశం మేరకు సంగారెడ్డి జిల్లా జోగిపేట ప్రభుత్వ వైద్యశాలలో గురువారం పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోగిపేట ప్రభుత్వ వైద్యశాలలో మొదటి రోజు పురుషులకు ఐదు మందికి ఒక్కొక్కరికి ఐదు నిమిషాల లోపు కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగిందని, మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం వల్ల దాదాపు మూడు నెలల వరకు మహిళలు పనులు చేసుకునే పరిస్థితి ఉండదని పురుషులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నచో రెండో రోజు నుంచి ఏవైనా పనులు చేసుకోవచ్చని సూచించారు. డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు సిబ్బందికి పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ కిరణ్ కుమార్, తాలిల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సత్యనారాయణ, పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి కిరణ్, నేరేడు గుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శంకర్ చౌహాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది: సిఐటియు







**సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4డిసెంబర్** పాశమైలారం, మెదక్: కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని, వాటిని రద్దు చేయకపోతే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ హెచ్చరించారు. సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు డిసెంబర్ 7 నుంచి 9 వరకు మెదక్ పట్టణంలో జరగనున్న నేపథ్యంలో పాశమైలారం పారిశ్రామిక వాడలో సిఐటియు ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. కిర్బీ చౌరస్తా నుండి బీపీఎల్ వరకు జరిగిన ఈ రన్‌కు అతిమేల మానిక్ జెండా ఊపి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులను బానిసలుగా మారుస్తాయని, వారి హక్కులపై మోడీ ప్రభుత్వం నేరుగా విరుచుకుపడుతోందని విమర్శించారు. వెంటనే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర మహాసభలకు 33 జిల్లాల నుండి కార్మిక నాయకులు, ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. డిసెంబర్ 7న జరగనున్న కార్మిక ప్రదర్శన%–%బహిరంగ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, అఖిలభారత సిఐటియు అధ్యక్షురాలు డాక్టర్ హేమలత, ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందించనున్నామని మానిక్ చెప్పారు. మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు, నాయకులు రాజు, తలారి శ్రీనివాస్, వెంకటేశ్, శేఖర్ రెడ్డి, నాగరాజు, నవీన్, ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గార్లపల్లి గ్రామ అధ్యక్షుడు సహా 100 మంది కాంగ్రెస్‌లో చేరిక



**సందేశం టైమ్స్ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి** డిసెంబర్ 4, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం గార్లపల్లి గ్రామానికి చెందిన %దీ=ూ% గ్రామ అధ్యక్షుడు ఈశ్వరప్ప, మాజీ సర్పంచ్ నాగేందర్ పటేల్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన నాయకులు మంత్రి నాయకత్వం పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ పార్టీకి తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లోడి సతీష్ కుమార్, అలాగే కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలు %ూ%. సుధాకర్, %ూ%. మాణేయ్య, అమరనాథ్, చిన్న సిద్దన్న, %ూ%. శంకరయ్య, సంగమేశ్వర్, %ూ%. మాణేయ్య, ఇమామ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన అవసరం:ఆర్టీవో టి.వి.ఎన్ లక్ష్మి





**కందుకూరు, డిసెంబర్ 04 సందేశం టైమ్స్:** విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని కందుకూరు ఆర్టీవో టి.వి. ఎన్ లక్ష్మి పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాల, శ్రీ చైతన్య హైస్కూల్ లో గురువారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో టి.వి.ఎన్. లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు నిబంధనలు పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, నిబంధనలు పాటించకపోవడమే అందుకు కారణమని పేర్కొన్నారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని, వాటిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, నాలుగు చక్రాల వాహనం నడిపేవారు సీటు బెల్టు ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపటం అత్యంత ప్రమాదకరమని విద్యార్థులకు సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు. బస్సు డ్రైవర్లు యూనిఫామ్ కలిగి ఉండి విద్యార్థుల పట్ల మర్యాదగా ఉండాలన్నారు. పిల్లల భద్రత విషయంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈమధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో డ్రైవర్లకు వినూత్నంగా కథ, పాటల రూపంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి అర్థమయ్యేలా వివరించారు. ప్రతి ఒక్క డైవర్ పిల్లలు బస్సు దిగిన తర్వాత సురక్షితంగా రోడ్డు దాటారా లేదో చూసుకున్న తర్వాత మాత్రమే బస్సులు డ్రైవ్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎం.వి.ఐ.



జె.అనిల్ కుమార్ డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.డ్రైవ్ చేయడానికి ముందు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ ఉపయోగించే విధానాన్ని, ఫైర్ సిలిండర్,హ్యామర్ యొక్క వాడుక ఉపయోగాన్ని పిల్లలకు తెలియచేయాలని, ఎక్కువమంది డ్రైవర్లు వాహనం నడుపు సమయంలో ఒక్క చేత్తో స్టీరింగ్ ను వాడటం గమనించడం జరిగిందన్నారు. అలా వాహనం నడుపుట వలన.. వాహనం అదుపు తప్పి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ సిలిండర్ వాడుక గురించి డెమో రూపంలో ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి చంద్రబాబు భరోసా

- సీఎం రిలీఫ్ ఫండ్ కు భారీగా నిధుల కేటాయింపు
- ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజారోగ్యం వైపే మొగ్గు
- తాజాగా 64 మందికి రూ.45 లక్షల చెక్కులు పంపిణీ చేసిన: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు,డిసెంబర్ 04 సందేశం టైమ్స్:** కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు 64 మంది బాధితులకు రూ.45 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసి లను స్వయంగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈరోజు 26వ విడతగా సీఎంఆర్ఎఫ్, ఎల్ ఓ సి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల్లోనే 879 మంది బాధితులకు 7కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసి చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే ఎంత పెద్ద మొత్తంలో అయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉందని, ప్రజల ఆరోగ్యం కొరకు త్వరలో ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఇన్సూరెన్స్ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎవరైనా ఆరోగ్యం బాగు లేక ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని జబ్బులకు వైద్యం చేయించుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారి కుటుంబాలకు అండగా ఉంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి పార్టీ నేతలకు కందుకూరు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించిన: కలెక్టర్ రాజాబాబు



**ఒంగోలు, డిసెంబర్ 04 సందేశం టైమ్స్:** డివిజన్ స్థాయిలో అభివృద్ధి అధికారి ఉండటం వలన క్షేత్రస్థాయిలో పరిస్థితులపై పర్యవేక్షణ పెరిగి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు.పాత జడ్పీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒంగోలు డివిజన్ డెవలప్మెంట్ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, డ్వామా ఏ.పీ.డీ. కార్యాలయాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖలో వినూత్న మార్పులు చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో అభివృద్ధిని పరుగులు పెట్టించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఎంపీడీవోలకు ప్రమోషన్లు ఇచ్చి డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్లుగా బాధ్యతలను అప్పగించిందన్నారు. దీని ద్వారా ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఎంపీడీవోలకు ప్రమోషన్లు లభించడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలోని డివిజనల్ స్థాయి కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు అధికారులు పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. దీనికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ల కార్యాలయాలను చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించి,అనంతరం ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని కలెక్టర్, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు వీక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిపిఓ వెంకటేశ్వరరావు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఎస్.ఈ. అశోక్, జడ్పీ సీఈవో జాలమ్మ ( ఇంచార్జ్), ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డి.ఎల్.డి.వో. సువార్త, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు..**

ఎంపీడీవోలుగా నియమితులై 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నప్పటికీ ఎంపీడీవోలుగానే కొనసాగుతున్న తమకు ప్రత్యేక గుర్తింపు లభించేలా ప్రమోషన్లు ఇచ్చిన ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ కు మార్కాపురం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాలు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం నుంచి వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన , ఉప ముఖ్యమంత్రితో మాట్లాడారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి అభివృద్ధి పనుల్లో వేగం పెరిగేలా చూస్తామన్నారు.



# గ్రామాల్లో మౌలిక వసతులపై దృష్టి పెట్టాలి

- పంచాయతీ నిధులను ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు పెట్టండి
- అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, డిసెంబర్ 4 సందేశం టైమ్స్:** కందుకూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి (డి డి ఓ) కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా, అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆదేశించారు. పట్టణంలోని విప్పగుంట రోడ్డులో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని అధికారులతో కలిసి ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలక మార్పులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఈరోజు ప్రారంభిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, అలాగే సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం అనుసంధానంగా పనిచేస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు.గత వైసిపి ప్రభుత్వం పంచాయితీలకు వచ్చిన నిధులను దారి మళ్లించడం ద్వారా, గ్రామాలలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. సర్పంచులు పవర్ లేని పాలకులుగా మిగిలిపోయారని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీల ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఆ నిధులను ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు పెట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, ఒక్కోసారి రూల్స్ ను కూడా పక్కనపెట్టి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి.డి.ఓ రాంబాబు, డి.ఎల్.పి.ఓ కృష్ణమోహన్, ఇంచార్జి ఏపిడి బాబురావు, కందుకూరు ఎంపీడీవో రత్నకుమారి లింగసముద్రం ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు, వలేటివారిపాలెం ఎంపీడీవో శంకర్రావు, ఉలవపాడు ఎంపీడీవో సురేష్, గుడ్లూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, కొండాపురం ఎంపీడీవో ఆదినారాయణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ రమేష్, పంచాయతీరాజ్ చంద్రమౌళి, కందుకూరు మండలం ఎంపీపీ ఇంటూరి సుశీల, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉన్న పెండింగ్ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయ్యాలి.

## మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు డిమాండ్




**కంకిపాడు సందేశం టైమ్స్** కేంద్రం, రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో నున్న ఎస్సీ ఎస్టీ పెండింగ్ బ్యాంక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయ్యాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ. ఎస్టీలో నిరుద్యోగ యువత నేటికి ఆర్థిక ఇబ్బందుల్లో జీవిస్తుండటంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాజ్యాంగ కర్తలు ఆశించిన మార్పు పీడిత వర్గాల్లో రాకపోవడం ఎస్సీ ఎస్టీ వర్గాల పట్ల ప్రభుత్వాలకు ఎంత చిత్తశుద్ధి ఉందో సమాజం అవగతం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో బ్యాక్ లాక్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై దాడులు దళిత అధికారులపై వేధింపులు అధికమయ్యాయని ఆయన ఆరోపించారు. ఎస్సీల ఆర్థిక అభివృద్ధికి అవసరమైన ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సినీ హీరో సజ్జ తేజ ను అభినందిస్తున్న బ్రహ్మాం



**వేమూరు సందేశం టైమ్స్** తెలుగు సినీ హీరో సజ్జ తేజను జనసేన పార్టీ నాయకులు సోమరవుతు బ్రహ్మాం మర్యాదపూర్వకంగా నో హెటల్ లో కలిశారు. ఈ సందర్భంగా తిరుమల.. తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని తేజకు బ్రహ్మాం అందించారు. ఈ సందర్భంగా బ్రహ్మాం మాట్లాడుతూ ఇంద్ర, హనుమాన్, మిరాకిల్ తదితర సినిమాల్లో నటించిన మీరు రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చెంది పలు సినిమాలలో నటించి తెలుగు ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించాలని కోరానన్నారు. అదేవిధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఆయన అండగా ఉండాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ. 1.50 లక్షల విలువైన సిమెంట్ బెంచీల వితరణ.




**గన్నవరం సందేశం టైమ్స్** కృష్ణాజిల్లా గన్నవరం లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల వితరణ జడ్పిహెచ్ఎస్ బాయ్స్ గ్రౌండ్ నందు 11 పోలీస్ స్టేషన్ వద్ద 2 సబ్ కోర్టు వద్ద 1 సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 1 గాయత్రి గుడి ప్రాంగణం వద్ద 1 స్పందన వికలాంగుల స్కూలు నందు 2 రైతు బజార్ నందు 2 ఫైర్ ఆఫీస్ నందు 1 రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆఫీసు నందు 2 కోర్టు ప్రాంగణం ముందు 1 మొత్తం 23 సిమెంట్ బెంచీలను 1,50,000 విలువ గలిగిన సిమెంట్ బెంచ్ లు ఒక్కొక్క సిమెంట్ నుంచి 6500 రూపాయలు, దాతల సహాయంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది దాతలు మదుపల్లి బాలకృష్ణమూర్తి, కర్ర వరప్రసాద్, వీసం ప్రసాదరావు, పువ్వల ఆదినారాయణ, కనకాల వెంకటేశ్వరరావు, ముక్కామల సుబ్బారావు, గన్నె వెంకటరావు, సయ్యద్ లాల్, వివి కృష్ణమోహన్, పొట్లూరి రామకృష్ణారావు, విశ్రాంత ఉపాధ్యాయులు సాంబశివ రెడ్డి, ఈ కార్యక్రమం ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా వృద్ధులు, ప్రజలు సేద తీరడానికి వీలుగా ఈ బెంచీలను ఏర్పాటు చేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ గొప్ప కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ బెంచీల వితరణ కార్యక్రమం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

# చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న : సిఆర్ఎం టి లు



**బద్వేలు,డిసెంబర్ 04 సందేశం టైమ్స్** చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా కష్టాలను తొలగించాలంటూ బద్వేల్ పట్టణానికి చెందిన సి ఆర్ ఎం టి లు పేర్కొంటున్నారు. గురువారం రాష్ట్ర యూనిట్ పిలుపులో భాగంగా తమ కష్టాలను వివరిస్తూ ఆయా మండలాల్లోని ఎంఈఓ లకు వినతిపత్రం రూపంలో అర్జీలను సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత తొమ్మిది సంవత్సరాలుగా ఏ విధమైన వేతన పెంపుదల లేకుండా 2016 సంవత్సరంలో ఫ్యాబ్ ఆమోదించిన 23,500 వేతనాలను చెల్లిస్తుందని, పెరిగిన అధిక ధరలతో కుటుంబ పోషణ అతి కష్టంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.స్కూల్ కాంప్లెక్స్ లను ఏ, బి క్లస్టర్ ప్రాతిపదిత విధానాన్ని విరమించాలని 2016లో ఫ్యాబ్ ఆమోదించిన వేతనాలను చెల్లిస్తున్నందున పెరిగిన ధరలకు అనుగుణంగా సిఆర్ఎంటి లు అర్హతల ఆధారంగా వేతనాలను పెంచాలని ఎంటీఎస్ లు అమలు చేయాలని, డీఎస్సీ లో వెయిటేజీలు ఇవ్వాలని, ట్రావెలింగ్ అలవెన్స్ లను పునరుద్ధరించాలని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గోపవరం మండల విద్యాశాఖ అధికారి కి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

# కోలాటం పునర్జీవం పొందుతున్న జానపద కళ



**పులివెందుల డిసెంబర్ 4 సందేశం టైమ్స్:** పల్లె జీవితానికి ప్రతిబింబంగా నిలిచే కోలాటం, నేటి ఆధునిక ప్రభావాలలో కూడా తన ప్రత్యేక స్థానాన్ని తిరిగి సంపాదిస్తోంది. 'కోలా' అంటే కర్ర%ా% ఆ కర్రను లయబద్ధంగా ఆడే ఆటే కోలాటం. ఇది కేవలం వినోదం మాత్రమే కాదు, గ్రామీణ సంస్కృతి, సామూహిక స్ఫూర్తి, సాంప్రదాయ కళారంగానికి ప్రతినిధిగా నిలిచే నృత్యరూపం. ఒకప్పుడు పల్లెటూర్లలో చిన్న పెద్దచోట్ల కోలాట బృందాలు తరచుగా కనిపించేవి. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా పాల్గొనడం దీనికి ప్రత్యేక అందాన్ని తెచ్చేది. పౌరాణిక కథలు, జానపద ఘట్టాలను ఆధారంగా చేసుకొని రూపొందించిన కోలాటపాటలు, స్వరులయాలతో సాగుతూ ప్రేక్షకులను అలరించేవి. గ్రామోత్సవాల్లో, పండుగల్లో, పంటపండుగల్లో కోలాటం లేకుండా కార్యక్రమాలు జరిగేవి కాదు. అయితే కాల ప్రవాహంలో మీడియా వినోదాల పెరుగుదలతో కొన్నేళ్లపాటు ఈ జానపద కళ మరుగునపడింది. గ్రామీణ కళాకారుల సంఖ్య తగ్గి, కోలాట కర్రల శబ్దం వినబడనంత నిశ్శబ్దం నెలకొంది. కానీ ఇటీవల పరిస్థితులు మారుతున్నాయి. సాంప్రదాయ కళల పట్ల మళ్లీ ఆసక్తి పెరగడం, స్కూళ్లు, కాలేజీల్లో జానపద ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇవ్వడం, యువత ముందుకు రావడంతో కోలాటం కొత్త ఊపును సంతరించుకుంటోంది. ప్రస్తుతం పల్లెల నుంచి పట్నాల వరకు వందల సంఖ్యలో కోలాట బృందాలు క్రియాశీలంగా ఉన్నాయి. బతుకమ్మ, సంక్రాంతి, బోనాలు, శ్రీరామనవమి, గ్రామోత్సవాలు, జాతరలు, తిరునాళ్లు ఏ కార్యక్రమమైనా కోలాట ప్రదర్శనలతో కళకళలాడుతోంది. రంగురంగుల దుస్తులు, రిత్మిక్ కర్రల ధమరిసే శబ్దాలు, లయపూరిత నృత్యచలనాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేస్తున్నాయి. సాంప్రదాయం తెచ్చిన అందాన్ని, కళాకారుల ప్రతిభను, గ్రామీణ సాంస్కృతిక వారసత్వాన్ని మళ్లీ వెలుగులోకి తీసుకొస్తున్న ఈ కోలాట పునరుద్ధరణ జానపద కళకు తిరిగి వచ్చిన వసంతమే అని చెప్పాలి.

# సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా అనారోగ్య బాధితులకు పునర్జన్మ ప్రసాదిస్తున్నాం

**కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 19 నెలల్లో 533 మంది అనారోగ్య బాధితులకు రూ.6 కోట్ల 50 వేలు ఆర్థిక సహాయం.**

**20 వ విడతగా కోవూరు నియోజకవర్గానికి చెందిన 45 మందికి రూ.37 లక్షల చెక్కుల పంపిణి చేసిన :ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**


**నెల్లూరు, డిసెంబర్ 04 సందేశం టైమ్స్:** ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వున్నా పేదవాడి ఆరోగ్యానికి ఏ లోటు రానీయకుండా అనారోగ్య బాధితులను ఆదుకుంటున్న సిఎం చంద్రబాబు నాయుడు కు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియ చేసారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో 20 వ విడతగా కోవూరు నియోజకర్గానికి చెందిన 45 మందికి రూ.37 లక్షలు, నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో మరో 11 మందికి దాదాపు రూ.9 లక్షల విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను బాధితులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా సిఎం చంద్రబాబు నాయుడు లక్షలాది మంది అనారోగ్య బాధితులకు పునర్జన్మ ప్రసాదిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 19 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో 20 విడతలుగా 533 మంది అనారోగ్య బాధితులకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా రూ.6 కోట్ల 50 వేలు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వున్నా పేదవాడి ఆరోగ్యానికి ఏ లోటు రానీయకుండా అనారోగ్య బాధితులను ఆదుకుంటున్న గొప్ప మనసున్న నాయకలని సిఎం చంద్రబాబు నాయుడు ను ఆమె ప్రశంసించారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, బిల్డింగులు కట్టడమే కాదని ఆపదలో వున్నోళ్ల కన్నీళ్లు తుడవడమే నిజమైన అభివృద్ధిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిఅభివర్ణించారు. పేదరికం అంటే డబ్బు లేకపోవడం కాదు, ఆపదలో సాయం చేసేవారు లేకపోవడమని ఆ లోటును చంద్రబాబు నాయుడు తీరుస్తున్నారన్నారు. క్యాన్సర్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యల వంటి పెద్ద ఆపదలు వచ్చినప్పుడు కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు కట్టలేని పేదలకు చంద్రబాబు నాయుడు ఒక పెద్ద దిక్కుగా నిలుస్తున్నారని ఇది మంచి ప్రభుత్వం, పేదలను ఆదుకునే ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు, విడవలూరు, కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డి పాళెం మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి శ్రీహరి రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, బత్తల హరికృష్ణ, పాశం శ్రీహరి రెడ్డి, ఆవుల వాసు, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కె.వి. శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.








# పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు : యార్లగడ్డ





**గన్నవరం సందేశం టైమ్స్** పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లాలో నూతనంగా నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన మొత్తం 77 డిడిఓ కార్యాలయాలయ భవనాలను లాంచనంగా వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ సచివాలయ-3 లో నూతనంగా నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం డి డి ఓ, డిఎల్పిఓ, ఏపిఓ, సిబ్బంది గదులను పరిశీలించారు. తదనంతరం డి డి ఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో భాగంగా కొత్తగా ప్రారంభించిన డి డి ఓ కార్యాలయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, వారికి సంబంధించిన వివిధ రకాల పనుల కోసం జిల్లా కేంద్రానికి రాకుండా డివిజనల్ స్థాయిలో ఏర్పాటుచేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల వద్దకు రావాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ కార్యాలయంలో డిడిఓ తో పాటు డివిజనల్ పంచాయతీ అధికారి, ఉపాధి హామీ సహాయ ప్రాజెక్టు అధికారి, సంబంధిత అధికారుల సిబ్బందికి వసతి కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా డి డి ఓ కు కొన్ని విధులు కేటాయించారని అందులో ముఖ్యంగా డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల వారి సమన్వయంతో అభివృద్ధి సాధించాలన్నారు. వారు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ పథకాలను సజావుగా అమలు అయ్యేలా చూడాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో పాటు అన్ని విభాగాలపై పరిపాలనాపరమైన అధికారాలు వారు కలిగి ఉంటారన్నారు. డివిజన్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని యార్లగడ్డ సూచించారు. డిడిఓ కార్యాలయం ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఓ పద్మజ, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గ్రామ సర్పంచ్ సర్నాల గంగారత్నం, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, టిడిపి నాయకులు సర్నాల బాలాజీ, బొప్పన హరికృష్ణ, పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006